## కాంగ్రెస్, బీజేపీలపై కేసు నమోదు

ఎల్లారెడ్డి, నవంబర్ 9: ఎల్లారెడ్డి పట్టణంలో నిబంధనలకు విరద్ధంగా ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్, బీజేపీలపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై గణేశ్ గురువారం తెలిపారు. బుధవారం పట్టణంలో నామినేషన్ కోసం అనుమతి పొందిన కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించలేదని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. కాగా గురువారం నామినేషన్ వేసేందుకు అనుమతి తీసుకున్న బీజేపీ నాయకులు సైతం నిబంధనలు పాటించలేదని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని చెప్పారు. విచారణ చేపడుతున్నామని ఎస్సై వివరించారు.

### కామారెడ్డికి తరలిన

## బీఆర్ఎస్ నాయకులు

తాడ్వాయి, నవంబర్ 9: కామారెడ్డిలో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో మాట్లాడారు. కామారెడ్డికి తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, కార్యదర్శి గోపాల్‌రావు, నాయకులు రాంరెడ్డి, నర్సారెడ్డి, సాయిరెడ్డి, రాజిరెడ్డి, రాజయ్య తదితరులు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు

## తాడ్వాయి విద్యార్థుల ఎంపిక



సమీర్, శ్రీకర్

తాడ్వాయి, నవంబర్ 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ గురువారం తెలిపారు. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలుర విభాగంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి జిల్లా జట్టు తరఫున రాష్ట్ర స్థాయి పోటీలో ఆడటానికి సమీర్, శ్రీకర్‌ను నిర్వాహకులు ఎంపిక చేశారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి 67వ ఎస్‌జీఎఫ్ పోటీలు సిద్దిపేటలో త్వరలో నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వెల్లుట్ల గ్రామస్తులు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రుద్రారం గ్రామస్తులు

# బీఆర్ఎస్ గెలిస్తే స్వపరిపాలన

- కాంగ్రెస్ వస్తే ఢిల్లీ పాలన
- ఎమ్మెల్యే జాజాల సురేందర్
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సురేందర్



బీఆర్ఎస్‌లో చేరుతున్న మాచాపూర్ ఉపసర్పంచ్ జహంగీర్



ఎమ్మెల్యే సురేందర్‌తో గాంధారి మండలం నేరల్‌దుబ్బ తండా గ్రామస్తులు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 9: బీఆర్ఎస్ గెలిస్తే స్వపరిపాలన అని.. కాంగ్రెస్ వస్తే ఢిల్లీ పాలన వస్తుందని, ప్రజలు విజ్ఞతతో స్వపరిపాలనకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాచాపూర్, వెల్లుట్ల, నేరల్ దుబ్బ తండా, లింగారెడ్డిపేట్ గ్రామస్తులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీ పాలనతో ఇబ్బందులే తప్ప సమస్యలు తీరే పరిస్థితి ఉండదన్నారు. గతంలో పాలించిన ఏ పాలకులు చేయని పనులు కేసీఆర్ చేశారని అన్నారు. ఎల్లారెడ్డిని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఎల్లారెడ్డిలో నూతన బస్టాండ్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పెద్దచెరువుపై రెండువైపులా బ్రిడ్జి, వంద పడకల దవాఖాన, ఎల్లారెడ్డిలో డయాలసిస్ సెంటర్, గాంధారిలో సెంట్రల్ రోడ్ డివైడర్, గ్రామగ్రామాన డ్రైనేజీల నిర్మాణాలు, సీసీ రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆదిమూలం సతీశ్‌కుమార్, నాయకులు నునుగొండ శ్రీనివాస్, ప్యాలాల రాములు, శ్రావణ్‌కుమార్, గంట రాజేశ్వర్, పటేల్ సాయిలు, భూంగారి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగులు అభ్యర్థులు.. ఏడు నామినేషన్లు

### ఎమ్మెల్యే జాజాల తరఫున నామినేషన్ వేసిన జడ్పీటీసీ సభ్యులు




ఎమ్మెల్యే సురేందర్ తరఫున నామినేషన్ వేస్తున్న జడ్పీటీసీ సభ్యులు

ఎల్లారెడ్డి, నవంబర్ 9: ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు గురువారం ఆరుగురు అభ్యర్థులు ఏడు నామినేషన్లు రిటర్నింగ్ అధికారి ప్రభాకర్‌కు అందజేశారు. నామినేషన్లు వేసిన వారిలో సుభాష్‌రెడ్డి (భారతీయ జనతా పార్టీ) రెండు సెట్లు, పెద్ద మహేశ్ (స్వతంత్ర్య అభ్యర్థి), శ్రీనివాస్ బదావత్ (విద్యార్థుల రాజకీయ పార్టీ), శంభుగళ్ల లక్ష్మయ్య (ధర్మ సమాజ్ పార్టీ), జాజాల సురేందర్ (భారత్ రాష్ట్ర సమితి), తలారి బాలరాజు (ప్రజాశాంతి పార్టీ) నామినేషన్ వేశారు.

ఎమ్మెల్యే సురేందర్ తరఫున ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట జడ్పీటీసీ సభ్యులు ఉషాగౌడ్, మనోహర్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సురేందర్ ఆదేశాల మేరకు వారు నామినేషన్ దాఖలు చేశారు. వారితోపాటు లింగంపేట సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పోచయ్య ఉన్నారు.

## కుక్కల బెడదను నివారించాలని కమిషనర్‌కు వినతి

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 9: కుక్కల బెడదను నివారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌కు పట్టణంలోని మూడో వార్డు ప్రజలు గురువారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని ప్రధాన రహదారితోపాటు మూడో వార్డులో విచ్చలవిడిగా కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడిచేసి గాయపరుస్తున్నాయని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని వారు కమిషనర్‌కు అందజేసిన వినతిపత్రంలో కోరారు.



భూంపల్లిలో ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఉపసర్పంచ్ సాయిలు



భిక్‌నూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సమీపిస్తున్న ఎన్నికల సమయం... జోరందుకున్న ప్రచారం

### సురేందర్ తరఫున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి రూరల్/ సదాశివనగర్, నవంబర్ 9: ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో గ్రామాల్లో ప్రచారం జోరందుకున్నది. బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే పథకాలను వివరిస్తూ.. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా సురేందర్‌ను మరోసారి గెలిపించాలని కోరుతున్నారు.

ఎల్లారెడ్డి పట్టణంలోని ఇంద్రానగర్, 12వ వార్డు, భిక్‌నూర్ గ్రామంలో బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు విచక్షణతో ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, నాయకులు జంగం నీలకంఠం అప్ప, అల్లం శ్రీను, ఎడ్ల కిషన్, సంగని పోచయ్య, గాదె తిరుపతి, ముజ్జూ, ఎరుకల సాయిలు, జగన్‌గౌడ్, రఘువీర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్‌ను భారీ మోజార్టీతో గెలిపించేందుకు బీఆర్ఎస్ సదాశివనగర్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భూంపల్లిలో ఎన్నికల ప్రచార రథాన్ని ఉప సర్పంచ్ పశుల సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి గడ్డపై బీఆర్ఎస్ జెండాను మరోసారి ఎగుర వేస్తామన్నారు. అందుకోసం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాదిక్ అలీ, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి రాజయ్య, ఆకుల శివదినం, విఠల్, లింబయ్యగారి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి మల్లేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆస మహేశ్, నాయకులు, గ్రామస్తులు సంకరి శ్రీనివాస్, శెకెల్లి రవి, మహేందర్, ఎంకపల్లి రాజేందర్, రహీం, దుబ్బాక నర్సారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కుమ్మరి రాజలింగం, రాంశెట్టి నర్సింహులు, ముదాం లక్ష్మణ్, షకీల్, శెకెల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.